# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 02 జనవరి 2024


## వైఎస్ఆర్‌సిపి హయాంలో బిసిలకు ప్రాధాన్యం

### రాష్ట్ర కార్మికశాఖ మంత్రివర్యులు గుమ్మానురు జయరాం



నందలూరు, జనవరి 1 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి హయాంలోని అన్ని రంగాల్లో బిసిలను ప్రోత్సహిస్తూ వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం వైఎస్ఆర్‌సిపి ప్రభు త్వమే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మానురు జయరాం పేర్కొన్నారు. జిల్లా బిసి ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ యూత్ లీడర్ పునగాని గుణయాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రివర్యులు గుమ్మానురు జయరాం కేక్ కట్‌చేసి యువతతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిసిలంతా ఏకతాటిపై నడవాలని రాజకీయాల్లో ప్రాముఖ్యత వహించాలని ఆయన అన్నారు. నేడు యువత రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించాల్సిన అవసరంఉందని అన్నారు. కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మానురు నారాయణస్వామి, గుమ్మానురు శ్రీనివాసులు, నందలూరు ఎస్ఐ మహ్మద్‌అబ్దుల్ జహీర్, ఏఎస్ఐ రాముడు, స్థానిక యువజన నాయ కులు ప్రదీప్, వినయ్, ఉపేంద్ర, వెంకటేశ్, రమణ, చిన్ను, తులసి, రంజాన్‌కుమార్ పాల్గొన్నారు.

## మహనీయులు శ్రీకేవలానంద లక్ష్మణార్య స్వామీజీ

### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, జనవరి 1, ప్రభాతవార్త

రామాపురం మండల కేంద్రంలో వెలసిన శ్రీ కేవలానంద లక్ష్మణార్య స్వామీజీ వారు ఎంతో మహనీయులని, మహిమాన్వితులని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. 64 సంవత్సరాల నుంచి రాయలసీమ ప్రాంతవాసులచే పూజలందుకుంటున్న లక్ష్మణార్య స్వామీజీ వారు మా ప్రాంతంలో ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆరాధనోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఆరాధన ఉత్సవాల గురించి తెలుసుకున్నారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు సాధు జెండాను ఊరేగింపుగా తీసుకొచ్చారు. భక్తుల సన్మానాన్ని స్వీకరించారు. ఆయనతో పాటుగా జడ్పీటీసీ మోసన వెంకటరమణ, సింగిల్ విండో అధ్యక్షుడు పెద్దరెడ్డి, చిన్నరెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి కలసికట్టుగా పని చేద్దాం

**అధికారులకు పిలుపు నిచ్చిన జిల్లా కలెక్టర్ గిరీష పియస్**

**జిల్లా కలెక్టర్, జెసి, డిఆర్‌ఓలను కలసి శుభాకాంక్షలు తెలియజేసిన వివిధ శాఖల అధికారులు**





కలెక్టర్‌ను కలసిన అధికారులు

రాయచోటి,జనవరి01,ప్రభాత వార్త :

2024 నూతన సంవత్సరంలో అన్నమయ్య జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కలసికట్టుగా పని చేద్దాం అని జిల్లా కలెక్టర్ గిరీష పియస్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని సోమవారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ గిరీష పియస్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణను వారి చాంబర్‌ల్లో వివిధ శాఖల అధికారులు, అనదికారులు మర్యాదపూర్వకంగా కలసి పూల మెక్కలు, పండ్లును అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇందులో భాగంగా జెసితొ కలసి కలక్టరేట్ రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకనుగుణంగా నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధి, ప్రజల మన్ననలు పొందేందుకు సమిష్టిగా నూతనోత్తేజంతో పని చేద్దాం అని కలెక్టర్ పేర్కొన్నారు. మనమంతా కలసి మెలసి కనీ వినీ ఎరుగని విజయాలు సాధిద్దామన్నారు.

జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, మున్సిఫల్ చైర్మెన్ ఫయాజ్ భాష, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డీఓలు సత్యనారాయణ,పురుషోత్తం,సర్వే అండ్ రికార్డ్సు ఎడీ జయరాజ్, గృహ నిర్మాణ శాఖ పీడీ శివయ్య, ఏపీ ఎస్పీ డిసియల్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఆర్‌డిఏ, డ్వామా పీడీలు సత్యనారాయణ, మద్దిలేటి, సిరికల్చర్ డిడి రాజశేఖర్ రెడ్డి, మున్సిఫల్ కమీషనర్ గంగ ప్రసాద్, జిల్లా నీటి పారుదల అధికారి కృష్ణమూర్తి, బిసి సంక్షేమ అధికారి సందప్ప, జిల్లా కోఆపరేటివ్ అధికారి గురుప్రకాశ్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కృష్ణ కిషోర్, కలక్టరేట్ రెవెన్యూ సిబ్బంది వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖా అధికారులు, వారి సిబ్బంది, వివిధ మండలాల తాహశీల్దార్లు, పాత్రికేయులు, తదితరులు జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలసి పెప్పగుచ్చం పూల మెక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెరువులకు ఎసరు...చోద్యం చూస్తున్న శాఖలు

రాజంపేట జనవరి 1 ప్రభాతవార్త



కబ్జా కోసం సదును చేసిన చెరువు స్థలం...

కబ్జాదారులు కన్నుపడితే చాలు జానడు జాగాకాళీ ఉందని తెలిస్తే రాత్రికి రాత్రే ఆక్రమించేసి కట్టడాలు కట్టేందుకు సిద్ధమవుతున్నరు.రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలంలో రోజురోజుకు భూకబ్జాలు మితి మీరిపోతున్నాయి.ఆ కబ్జా స్థలాలు ఏ స్థాయివి ఎలాంటివి అని కూడా చూడకుండానే వాటిని చదును చేసి ఆక్రమించేస్తున్నారు.చివరకు కోండలు,గుట్టలే కాదు చెరువులకు కూడా ఎసరు పెట్టే పరిస్థితులు మండలంలో దాపరించాయి అంటే సంబంధిత శాఖలు అధికారులు చోద్యం చేస్తునట్లే తెలుస్తుంది.వీరి కబ్జాలు బట్టి చూస్తుంటే వాటిని అడ్డగించాల్సిన అధికారులే వారికి వత్తాసు పలికి వంట కాగుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే సరిగ్గా 10 రోజులు కాకముందే నాలుగైదు చోట్ల ప్రభుత్వ స్థలాలు కబ్జా చేశారు.అధికారులు అడిగితే కాస్త స్పందించడం తప్ప వారు వాటిని బిధ్యతగా కాపాడే పరిస్థితులో లేకపోవడంమే కాకుండా కబ్జాదారులకు సహకరించి వారితో చేతులు కలిపి వారి నుంచి ముడుపులు దందు కోవ డం అన్నది ఆశ్చర్యకరంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఓబులవారి పల్లె చిన్నవోరంపాడు రహదారికి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఓ రైతు ఎంతో కాలం నుంచి అనుభవిస్తూంటే ఆ స్థలానికి సంబందించిన రేట్లకు రెక్కలు రావడంతో మండలంలోని కొంతమంది అధికారుల సహకారంతో రాజకీయ పలుకుబడును ఉపయోగించి దానిని కబ్జా చేసి లక్షల రూపాయలకు విక్రయించుకున్నట్లు తెలుస్తోంది. కడప చెన్నై ప్రధాన రహదారి ముక్కావారి పల్లి సబ్ స్టేషన్ లో సమీ పంలో ఉన్న స్థలాన్ని కబ్జా చేసేందుకు కబ్జాదారుడు సదును చేశారు.ఇది ఇలా ఉంటే నిన్నకాక మొన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన ఎన్.జీవో కాలనీ లో ఆ స్థలాలకు అదికరేట్లు వొచ్చాయన్న యోచనతో కబ్జాదారులు కన్నేసి దాన్ని ఆక్రమించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసేకునేందుకు కూడా సన్నదమైనట్లు తెలుస్తుంది.కొంత మంది వ్యతిరేకించడంతో ప్రస్తుతానికి దానిని ముసుగులో పెట్టుకున్నారు.ఇదిలా ఉంటే ఈరోజు సర్వే నెంబర్ 1092లో ఉన్న సంజీవపురం చెరువునే ఆక్రమించుకునేందుకు ఓ కబ్జాదారుడు పనిచేసి దానిని చదును చేసి ఆ ప్రాంతంలో అక్రమ కట్టడం నిర్మించేందఉకు నిర్మాణానికి కావాల్సిన సామాగ్రిని కూడా చేరినట్లు తెలుస్తుంది.దీని పట్ల రెవెన్యూ అధికారులు పట్టీ పట్టనట్లు స్పందిస్తున్నట్లు తెలుస్తుంది. ఇరిగేషన్ శాఖ అధికారులకు చెరువులు పట్ల సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.కబ్జాకోరుల పట్ల సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు సరైన చట్టాలు చర్యలు చేపట్టకపోతే సాగు నీటి చెరువులు కొండలు కూడా ఆక్రమణ దారుల చేతిలో పడి అక్రమ కట్టడాల నిర్మాణాలతో వెలిసే అవకాశాలు మెండుగా కనపడుతున్యాయి చిన్న చిన్న ఆక తాయి లులాంటి కబ్జా దారులు ఇలా పెద్దపెద్ద సాగునీటి చెరువులు ఆక్రమస్తున్నా రంటే వీరికి రాజకీయంగా ఎంత పలుకుబడి ఉందో తెలుస్తుంది. దీనికి తోడు అధికా రుల వారితో చేతులు కలిపి వారికి వత్తాసు పలికి వంట కాగడం అన్నది మరిదారుణంగా ఉంది. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే చెరువులు కూడా ఆకతాయి అక్రమార్కుల చేతుల్లో అక్రమ కట్టడాలుగా నిలిచిపోతాయని తెలుస్తుంది.

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను కలిసిన పలువురు నాయకులు



బద్వేలు రూరల్ , జనవరి 01 ప్రభాతవార్త

నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజాము నుండే ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, ఏపీ సివిల్ సప్లయస్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందర రామిరెడ్డి, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ పుత్తా లక్ష్మిదేవి, శ్రీరాములు, వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి తో పాటు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి స్వీట్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి న్యూఇయర్ శుభాకాంక్షలు పోతిరెడ్డి గంగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 2024వ సంవత్సరంలో వైసీపీ నాయకులు, ప్రజలందరూ భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



ప్రొద్దుటూరు, జనవరి 1, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి నివాసంలో అభిమానుల కోలాహాల మధ్య సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి నివాసానికి మున్సిపల్ కౌన్సిలర్లు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు, మహిళా నేతలు పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు చేరుకొని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా మొహిద్దీన్, రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మెన్ జింకా విజయలక్ష్మి, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్టాబాలాజి, కమాల్‌బాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, వైసిపి జిల్లా అధికార ప్రతిధి పడిగాల దస్తగిరి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతిధి సుధాకర్ మాదిగ, వైసిపి నాయకులు ఎద్దుల రాయపురెడ్డి పాల్గొన్నారు.

## నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

నూతన సంవత్సర సందర్భంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే నవాజ్‌బాషాను పట్టణంలోని పలువురు నాయకులు కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛైర్మెన్‌లు జింకా వెంకటాచలపతి, నూర్ అజామ్‌లతో పాటు వైఎస్ఆర్ సిపి నాయకులు సిపి.సుబ్బారెడ్డి, తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషాను కలసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందజేసి స్వీట్లు అందజేశారు. వివిధశాఖలకు చెందిన అధికారులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు సదుంకు వెళ్ళి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని కలసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా కూడా ఎంపి, మంత్రిని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలు మంత్రిని, ఎంపిలను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మదనపల్లె ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రమేష్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్

## మంత్రి పెద్దిరెడ్డి, ఎంపిలను కలసిన నాయకులు



మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

నూతన సంవత్సర సందర్భంగా సోమవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలను వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు సిపి సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, సిపి రాఘవరెడ్డిలు కలసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరందరూ సదుం అయ్యప్పస్వామి ఆలయం వద్ద మంత్రిని కలసి శాలువతో సన్మానించడం జరిగింది. తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిని కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



బద్వేలు , జనవరి 01 ప్రభాతవార్త

2024 నూతన సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో విజయమ్మ కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో టీడీపీకి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ఈ ఎన్నికలు సవాలుగా తీసుకుని సమిష్టి కృషితో గెలిగేందుకు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం విజయమ్మ, తెలుగు దేశం నాయకులు రోశన్నలు జ్యోతి క్షేత్రం వెళ్లి కాశినాయనను దర్శించుకునా న్నరు. కార్య క్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నార.


## లోపలి పేజీల్లో

2024లో తెలుగుదేశం విజయం ఖాయం ...4లో

అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు

బ్రహ్మంగారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ...4లో

నల్లారి ఇంట ఘనంగా నూతన సంవత్సర నల్లారి ఇంట ఘనంగా నూతన సంవత్సర




ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అన్నమయ్య జిల్లా ఎస్‌పి



అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

## నూతన సంవత్సర వేడుకల్లో మేడా, ఆకేపాటి



రాజంపేట అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల్లో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. రాజంపేట బైపాస్‌రోడ్డులోని మేడా భవన్‌లో ఎమ్మెల్యే నూతన కేక్‌ను కట్‌చేసి సంబరాల్లో పాల్గొన్నారు. అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆకేపాటి ఎస్టేట్‌లో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి సంబరాలో్ల పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అమర్‌నాథ్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామనామ స్మరణతో మర్మోగిన కోదండరామాలయం

ఒంటిమిట్టజనవరి 1 ప్రబాతవార్త



స్దానిక కోదండ రామాలయం రామనామ స్మరణతో మార్మోగింది. నూతన సంవత్సరం కావడంతోసోమవారం ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. జిల్లా నుంచే కాక రా ష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ఆర్చకులు శ్రావన్‌కుమార్, పవన్‌కుమార్‌లు వేకువజామునే మూలవిరాట్‌లకు ఆభిషేక ం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతే ్యకంగా తెప్పించిన పూలతో ఆలంకరించారు. సోమవారం వేకువ జామునుంచే భక్తులు బారులు తీరారు. భక్తులుకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఆదికారులు తగిన ఏర్పాట్లు చేశారు. పోలీసులు గట్టి బందో బస్తును ఏర్పాటు చేశారు.

## రాంప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



రాయచోటి,జనవరి01,ప్రభాత వార్త :

రాయచోటి నియెజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభిమానులు భారీగా తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఎన్ కాలనీలోని మండిపల్లి భవన్‌లో ఉదయం నుంచే రంప్రసాద్ రెడ్డి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హజరై ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు కార్యకర్తలు కేకులు తెచ్చి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా కట్ చేయించారు. అలాగే అభిమానులు పండ్లు పూలమాలలు బొకేలు మెక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు నామీద చూపిన అభిమానానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## మాటలు అంగన్‌వాడీలకు, మూటలు వైకాపా నేతలకా?



లక్కిరెడ్డిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త

మాటలు అంగన్‌వాడీలకు, మూటలు వైకాపా నేతలకు అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్‌కొండారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు ధ్వజం అంగన్ వాడీలకు ప్రభుత్వ తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు ఎక్కువ ఇత్తాం. 3 నెలల తరువాత వేతనాలు పెంచుతాం, సమ్మె చేయడం సరికాదని సమ్మె విరమించండి అంటూ కేవలం మాటలతో సరిపెట్టి, శాసనసభ్యు లకు మూడుసార్లు వేతనం పెంచుకున్నారని మాటలు అంగన్‌వాడీలకు, మూటలు మీ ప్రజా ప్రతినిధులకా అని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్టులలోని అంగన్‌వాడీల సమ్మె 18వ రోజు నిరాహారదీక్షల సందర్భంగా శిబిరానికి హాజరై అంగన్‌వాడీల సమ్మెనుద్దేశించి మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అంగన్‌వాడీలు న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి గత 18 రోజులుగా సమ్మె చేస్తుంటే చూసీచూడనట్లు వ్యవహరించడం సరైంది. కాదన్నారు. ధరలు విపరీతంగా పెరిగాయని అంగన్‌వాడీలకిచ్చే వేతనం బిల్లులు సకాలంలో రాక అప్పులతో మానసిక వేదన పడుతున్నారన్నారు. ధరలకను గుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వకపోయినా మీరిచ్చిన మాట ప్రకారం తెలంగాణ అంగన్‌వాడీల కన్నా అదనంగా వెయ్యి రూపాయల ఎక్కువ ఇస్తానని ఓట్లు వేయించుకుని అధికారం చేపట్టి పనిభారం పెంచి జీతాలు పెంచకపోవడం సిగ్గుమాలిన చర్యగా పేర్కొన్నారు. రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టి సమ్మెను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, లక్కిరెడ్డిపల్లి, ప్రాజెక్టు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.సుకుమారి, ఓబులమ్మ, లక్ష్మీదేవమ్మ, ప్రభావతి, రెడ్డమ్మ, శ్రీవాణి, విజయ, చిట్టెమ్మ, ఇరగమ్మ, రుక్మిణమ్మలతో పాటు గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పెద్దఎత్తున హాజరయ్యారు.

## మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి



పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త

నూతన సంవత్సరం 2024 సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీశాఖ, పర్యావరణం, సైన్సు అండ్ టెక్నాలజీ, భూగర్భ గనులశాఖల మంత్రి, వైఎస్సార్ సీపీ రీజినల్ ఇన్‌చార్జి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్ల మెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, తంభళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాదరెడ్డిని ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మర్యాద పూర్వకంగా కలిసి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి బుక్కేలను సమర్పించి అనంతరం మంత్రి, ఎంపీలకు దుశ్శాలువ కప్పి సత్కరించారు. మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన వారిలో జిల్లా సర్పంచిల సంఘం అద్యక్షులు హబీబ్‌బాషా, ఎంపీపీ సతీష్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని బుక్కేలను సమర్పించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## భీమా కోరేగావ్ స్ఫూర్తితో పోరాడుదాం



పీలేరు, జనవరి 01 ప్రభాతవార్తః

పీలేరు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చి 206 బీమా కోరేగావ్ శౌర్య దివస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమల్మ ధరణ్‌కుమార్, బాస్ కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, అత్తార్‌బోదేషా, గురునాథం, కిల్లా విజయ్‌కుమార్ మాట్లాడుతూ మహర్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమా కోరేగావ్ శౌర్య దివస్ అని కుల వ్యవస్థ దుర్మార్గపు అణచివేత, వివక్ష అంటరాని తనం నుంచి విముక్తి పొందడానికి మహార్‌పీడిత కులానికి చెందిన ఐదువందల మంది సైనికులు 1818 జనవరి 01వ తేదీ నాడు బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ తరఫున రెండవ బాజీరావు పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున విరోచితంగా పోరాడి విజయం సాధించారు. నేడు కుల వ్యవస్థ ఆదునిక రూపాలు సంతరించు కుని గ్రామాల నుంచి పట్టణాల వరకు పాఠశాలల నుంచి యూని వర్శిటీల వరకు చిన్న పని ప్రదేశాల నుంచి కార్పోరేట్ కంపెనీలు ప్రభుత్వ రంగం సంస్తల వరకు రాజ్యమేలుతోంది. అనంతరం ఈదేశ రాజ్యాంగంలో దళితులకు హక్కులను పొందుపరచడంతో పాటు కుల వర్గ పీడిన అంతం కావాలని ఆశించి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం ప్రాతిపదికన మహిళలు దళితులు ఆదివాసీలు మైనారిటీలతో కూడిన బహుజనులు నేడు ప్రజాస్వామ్య దేశంలో బహుజన రాజ్యం కోసం కొత్త ఎత్తుగడులుతో ముందుకు సాగాలి, జ్యోతీరావు పూలే పెరి యర్ సాహూ మహరాజ్ నారాయణ గురు లాంటి మహానుభావుల మార్గంలో బహుజనుల్లో ఎదిగి వాళ్లు విలువలతో రాజకీయాల నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిస్మిల్లా ఆటో యూనియర్ రాష్ట్ర అద్యక్షులు బోదేషావలి, గట్టప్ప, సురేంద్ర, షేక్‌షాహిన్‌షా, ఆనంద్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా పత్తూరు ఓబన్న నియామకం

ఖాజీపేట జనవరి 1, ప్రభాతవార్త



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బిసి కాలనీ ఖాజీపేటలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పత్తూరు ఓబన్న ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షు డిగా ఎన్నికయ్యారు. కడప తి.తి.దే కల్యాణ మండపంలో జరిగిన ఎస్టీయూ వార్షికోత్సవ సమావేశంలో ఆయనను కమిటీ వారు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో యం.శ్రీనివాసులు, ఎస్ కరీముల్లా, జి.రామ మోహన్, వై.పెంచలయ్య ఎం.మునెయ్య పాల్గొన్నారు.

## సర్పంచ్ చలపతికి అభినందనలు వెల్లువ



మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం శుభాకాంక్షలు వెల్లువులా వచ్చాయి. పట్టణంలోని వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో పాటు గ్రామంలోని నాయకులు, సచివాలయ ఉద్యోగులు సర్పంచ్‌కు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆత్మీయ బృందం శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా సర్పంచ్ చలపతి గ్రామంలో అందరివాడిగా పేరు పొందడంతో ప్రతి ఒక్కరూ ఆయనను అభినందించారు. గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేన కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ



మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

పట్టణంలోని జనసేన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జనసేన పార్టీ నాయకులు శ్రీరామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, టిడిపి, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సరానికి చెందిన క్యాలెండర్లు ఆవిష్కరణ జరిపారు. అనంతరం కేక్‌కట్‌చేసి కార్యకర్తలు పంచుకొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, దారం హరిప్రసాద్, శంకర, కోటికొండ చంద్రశేఖర్, సోను, నూరుల్లా పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు శుభాకాంక్షలు వెల్లువ



మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త :

నూతన సంవత్సరం సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువులా వచ్చాయి. సోమవారం ఛైర్‌పర్సన్ ఇంటికి వెళ్లి పలువురు కౌన్సిలర్లు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డికు పట్టణంలోని పలువురు ప్రముఖులు పుష్పాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అమీర్‌బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త

కడప నగరంలోని కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు నివాసంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెదేపా నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా అమీర్‌బాబు ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఈ నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.

## ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధం

### – రూ.20వేలు నష్టం



లక్కిరెడ్డిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త

మండలంలోని మద్దిరేవుల గ్రామం జీఎంఆర్ కాలనీకి చెందిన రైతు జాల చిన్నప్ప, జాల ఆంజనేయులు వరిగడ్డివామి ప్రమాదవశాత్తు కాలిపోవడంతో రూ.20 వేలు నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో మంటలు ఆర్పి ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోయారు. ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని వారు కోరారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి: మేడా విజయశేఖర్‌రెడ్డి

ఒంటిమిట్టజనవరి1ప్రభాతవార్త

రాష్ట్ర ఆభివృద్ధి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమనిరాజంపేట నియెజకవర్గ టిడిపి నాయకులుమేడా విజయశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక హరితా హాటల్‌లోనూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయం తధ్యమన్నారు. పేదబడుగు బలహీన వర్గల ప్రజలు ఆభి వృద్ధి చేందాలంటే ఆది నారాచంద్రబాబునాయుడు తోనే సాధ్యమాన్నరు. ప్రతి ఒక్కరూ తెలుగు దేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.ఆనంతరం బారీ కేకు కట్ చేశారు. ఈసందర్భంగా ప్రజలకు బోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్,మండల టిడిపియువనాయకులు దిలీప్‌కుమార్,నాయకులు షఫీవుల్లా,రామకృష్ణరెడ్డి,పత్తి కృష్ణయ్య, బిల్లా పెంచలయ్య,నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

## అంగన్వాడి మహిళల పట్ల వివక్షత తగదు

### ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి జి.ఆదినారాయణ రెడ్డి



రాజంపేట జనవరి 1 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలైన మహిళలను రోడ్డుపైకి బైఠాయించేటట్లు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వారి పట్ల వివక్షత చూపడం తగదని.ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి జి.ఆదినారాయణ రెడ్డి అన్నారు. గత 22 రోజుల యుంచి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ మహిళలు చేపడుతున్న నిరవధిక సమ్మెకు సోమవారం రైల్వేకోడూరులో ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సమ్మె రోజులు 22 అయినప్పటికీ ఏడాది దాటినట్టే లెక్క అన్నారు ప్రతి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను ఆదిలో ఉపయోగించుకుని ఆఖరిలో త్రీవ ఇబ్బందులకు గురి చేయడం వారికి ఆనవాయితీగా మారింది అన్నారు ప్రస్తుతమున్న ప్రభుత్వానికి అంగన్వాడీ కార్యకర్తలు అన్ని విధాల ఎదురెడ్డి ఎన్నికలలో కార్యకర్తల పనిచేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలనే బృహత్తర పథకాలను ప్రవేశ పెట్టి దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరుపొందారన్నారు అయితే అంగన్వాడీ కార్యకర్తల పట్ల అత్యంత స్వల్ప కోరిక వారి సమస్యను తీర్చడంలో ముఖ్యమంత్రి జాప్యం చేసి వివక్షత చూపడం తగదన్నారు తక్షణమే వారి పట్ల స్పందించి వారికి హామీ ఇచ్చిన మేరకు కోరికలు నెరవేర్చి అంగన్వాడీ కార్యకర్తలను పార్టీ కార్యకర్తలుగా బలోపేతం చేసుకునేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. అంగన్వాడీ మహిళలకు ఎల్లవేళలా ఎస్టీయు సంఘం సమస్యల పరిష్కారానికి మద్దతు తెలుపుతుందని వారికి ఆదినారాయణ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు బాలసుబ్రమణ్యం కుమార్ రామకృష్ణయ్య .మస్తాన్ రామ ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం మాజీ ప్రెసిడెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులకు ఘన సన్మానం



కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త

కడప నగరంలోని బీకేఎం వీధిలో ఉన్న కార్యాలయంలో 2024వ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకారుల సంఘం మాజీ ప్రెసిడెంట్ డి.సబ్‌జాన్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హిదయత్ అలీఖాన్‌ను ఘనంగా సన్మానించి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల సంఘం సభ్యులు మాట్లాడుతూ స్వర్ణకారుల సంఘానికి ఉత్తమ సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డి.సబ్‌జాన్, డి.హిదయత్ అలీఖాన్ సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల టింబర్ డిపో గోపీకృష్ణకు గజమాలతో ఘన సన్మానం



కడప కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త:

2024 నూతన సంవత్సర పర్వదిన సందర్భంగా తిరుమల డిపో అధినేత కంచి గోపీకృష్ణను వారి కార్యాలయంలో సోమవారం వైఎస్.జగన్ యువసేన వ్యవసస్థాపక అధ్యక్షులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సాయిపేట శ్రీను ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గోపీకృష్ణతో నూతన సంవత్సర కేకును మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకరాపురం సింధు, సుబ్బరాయుడు, కృష్ణారెడ్డి, అప్ప, గౌస్‌బాషా, చంద్రశేఖర్‌రెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ బుద్ధుడు

గౌతమ బుద్ధుడి అసలు పేరు సిద్ధార్థుడు. ఇతడు కపిలవస్తు రాజ్యానికి చెందిన శాక్య వంశీయుడు. తండ్రి శుద్ధోధనుడు, తల్లి మాయాదేవి(మహామాయ),సిద్దార్థుడు క్రీ.పూ. 563లోప్రస్తుత నేపాల్‌లోని లుంబినీవనంలోజన్మించాడు.తల్లి మరణం తో సవతి తల్లి ప్రజాపతి గౌతమి వద్ద పెరిగాడు. చిన్న తనంలోనే ఆధ్యాత్మిక చింతనలను అలవర్చుకున్నాడు. 19వ ఏట యశోధరను వివాహం చేసుకున్నాడు. వీరి కుమారుడు రాహులుడు. సిద్దార్థుడు ఒక రోజు కపిలవస్తు నగరంలో పర్యటిస్తుండ గా వృద్ధుడు,వ్యాధి గ్రస్తుడు, మృతదేహం, సన్యాసుడానిచూశాడు.ఈ నాలుగు దృశ్యా లు అతడి ఆలోచనలో మార్పు తీసుకు వచ్చాయి. మొదటి మూడు దృశ్యాలవల్ల జీవితం దుఃఖం లేని జీవితాన్ని సాధిం చడం ఎలా? అని తెలుసుకోవడానికి 29వ ఏట ఇంటి నంచి వెళ్లిపోయాడు. సత్యాన్ని అన్వేషిస్తూ ఇల్లు వదిలి వెళ్లిన వారిని పరివ్రాజకుడు అంటారు.

## బోధనలు

బుద్ధుడి బోధనలు లేదా బౌద్ధమత సిద్ధాం తాలను ఆర్యసత్యాలు అంటారు. గౌతమ బుద్ధుడు నాలుగు ప్రధాన సిద్ధాంతాలను ప్రబోధించాడు.

1.ఈప్రపంచం మొత్తం దుఃఖ మయం (దుఃఖ)2.దుఃఖానికి కారణం కోరికలు (సముదయ)3.దుఃఖం పోవాలంటే కోరికలు నశించాలి(నిరోధ)

4.కోరికలు నశించడానికి అష్టాంగ మార్గాన్ని అనుసరించాలి (మార్గ)

వేదాలు ప్రామాణికంకాదని, యజ'యాగాల వల్ల మోక్షంరాదని, కులమతభేదాలు పాటిం చరాదని,జీవహింసచేయకూడదని, అసత్యం మాట్లాడవద్దని, అవినీతికి పాల్పడరాదని, ఇతరుల ఆస్తినిస్వాధీనం చేసుకోకూడదని బుద్ధుడు బోధించాడు. కాశీ, మగధ, కపిల వస్తు,వైశాలిలాంటి రాజ్యాంలను సందర్శిస్తూ తన ధర్మాన్ని ప్రచారం చేసి, అనుచరులను బౌద్ధసంఘంగా ఏర్పరిచాడు. క్రీ,పూ. 483 లో 80వఏట ప్రస్తుత ఉత్తర్‌ప్రదేశ్‌లోని కుశి నగరంలో మహాపరి నిర్యాణం చెందాడు.

## ఆరోగ్యానికి అమృతం...మునగ



మునగ అనేక ఔషధ గుణాలతో నిండి ఉంది. దాని వేరు నుండి దాని ఆకులు మరియు దాని నుండి వచ్చే కూరగాయలు ప్రతిదీ ఉపయోగకరంగా ఉంటుంది. మునగతో 300 రకాల రోగాలు నయం అవుతాయని ఆయుర్వే దంలో చెప్పబడింది. అనేక వ్యాధులలో ఔషధం కంటే మునగ విలువైన వజ్రం అనే వాస్తవాన్ని సైన్స్ కూడా అంగీకరించింది. హెల్త్‌లైన్ న్యూస్ ప్రకారం.. మునగ హై బ్లడ్ షుగర్ ను చాలా వరకు తగ్గిస్తుంది అని చాలా అధ్యయనాలలో కనుగొనబడింది. బ్లడ్ లో షుగర్ కారణంగా గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. పబ్‌మెడ్ సెంట్రల్ జర్నల్‌లో ప్రచురించిన నివేదిక ప్రకారం.. 30 మంది మహిళలకు ప్రతిరోజూ 7 గ్రాముల మునగ ఆకుల పొడిని ఇచ్చినప్పుడు, రక్తంలో చక్కెర స్థాయి 13.5 శాతం తగ్గింది. అధ్యయనం ప్రకా రం, ప్రతిరోజూ 50 గ్రాముల మునగ పొడి రక్తంలో చక్కెరను 21 శాతానికి పైగా తగ్గిస్తుంది. మునగలో ఐసోథియోసైనేట్స్ సమ్మేళనం వల్ల బ్లడ్ లో షుగర్ పెరగదని శాస్త్రవేత్తలు భావిస్తు న్నారు. మునగ..300 రకాల వ్యాధులను నయం చేసే అద్భుత చెట్టు అని ఆయుర్వేద వైద్యురాలు దీక్షా భావ్‌సర్ సోషల్ మీడియాలో తెలిపారు. జుట్టు రాలడం, గోళ్ల-మొటిమలు, రక్తహీనత, కీళ్లనొప్పులు, దగ్గు, ఉబ్బసం వంటి వ్యాధులు మునగతో నయమవుతాయి. ఇది రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. మునగలో యాంటీబయాటిక్, అనాల్జెసిక్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫమేటరీ, యాంటీకాన్సర్, యాంటీ డయాబెటిక్, యాంటీవైరల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ లోపాన్ని తొలగిస్తుంది. దీనితో పాటు, ఇది అధిక రక్తపోటు మరియు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మునగతో కిడ్నీ, లివర్ నిర్విషీకరణ చేయవచ్చు. బరువు తగ్గడంలో మునగ చాలా మేలు చేస్తుంది. మునగ జీవక్రియను పెంచుతుంది. ఇది థైరాయిడ్ పనితీరును సరిచేస్తుంది. ఇది కొత్త తల్లిలో పాల ఉత్పత్తిని పెంచుతుంది. దీన్ని మీ రోజువారీ ఆహారంలో కూడా చేర్చుకోవచ్చు అంటున్నారు డాక్టర్ దీక్షా భావ్‌సర్. మీరు రోజూ మునగకాయను తినలేకపోతే, దాని ఆకుల పొడిని రోజూ ఒక చెంచా తీసుకోండి, ఇది మిమ్మల్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. మీరు పిండితో కలపండి, అది కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కాకుండా, మీరు దీన్ని డ్రింక్స్ లో కలుపుకుని తాగవచ్చు. అయితే, ఒక టీస్పూన్ కంటే ఎక్కువ పొడిని తీసుకోకండి. మునగ ప్రభావం వేడిగా ఉంటుంది కాబట్టి శరీరంలో వేడి సమస్య ఉన్నవారు మునగకాయను తినకూడదు. ఉదాహరణకు ఎసిడిటీ, బ్లీడింగ్, పైల్స్, హెవీ పీరియడ్స్, మొటిమలతో బాధపడేవారు మునగకాయను తినకూడదు. మీరు మీ రోజువారీ ఆహారంలో మునగను చేర్చాలనుకుంటే, ముందుగా డాక్టర్ ని సంప్రదించండి.

## ఉదయాన్నే నీరు తాగితే కొవ్వు పరార్



శారీరక శ్రమతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం దీనికి చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి మీ ఆహారంలో మెంతులు చేర్చండి. పురాతన కాలం నుంచి మెంతి గింజల్ని ఔషధంగా ఉపయోగిస్తున్నారు. వీటిలో ఫైబర్, ఐరన్, విటమిన్ A,D వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ విత్తనాలను సరిగ్గా తీసుకుంటే, బరువు సులభంగా తగ్గవచ్చు. ఆయుర్వేదం ప్రకారం, బరువు తగ్గడానికి మెంతులు ప్రయోజనకరంగా ఉంటాయి. మెంతి గింజలలో కరగని ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియకు మంచిది. శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఈ సూపర్‌ఫుడ్, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. మొత్తంమీద, మెంతులలో లభించే పోషకాలు బరువు తగ్గడంలో ప్రభావవంతంగా ఉన్నాయని రుజువైంది. బరువు తగ్గడానికి మీరు ఆహారంతో పాటు మెంతుల నీరు కూడా తాగాలి. ఒక టేబుల్ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టండి. తర్వాత వడకట్టి ఆ నీటిని తెల్లారి ఖాళీ కడుపుతో తాగాలి. మెంతి టీ చేయడానికి మీకు ఒక టీస్పూన్ మెంతి గింజలు, దాల్చిన చెక్క, అల్లం ముక్కలు అవసరం. ఒక పాత్రలో నీటిని మరిగించి అందులో ఈ మూడు పదార్థాలనూ కలపండి. ఇది సిద్ధం చేయడానికి 5 నిమిషాల కంటే తక్కువ సమయం పడుతుంది. ఈ టీ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అల్లం, దాల్చినచెక్క రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. రెండూ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెండు టేబుల్ స్పూన్ల మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఈ మొలకెత్తిన మెంతి గింజలను ఉదయాన్నే తినండి. అదనంగా, వాటిని భోజనంతో పాటూ తినవచ్చు. దీని కోసం మీరు మెంతుల గింజలను రుబ్బుకోవాలి. ఆ తర్వాత అందులో తేనె మిక్స్ చేసి తినాలి. ఆ తరువాత, తేనె, నిమ్మరసంతో కలిపి హెర్బల్ టీగా తీసుకోవచ్చు. తేనెలో విటమిన్ B, కాల్షియం, జింక్, ఐరన్, కాపర్ మొదలైనవి ఉంటాయి. ఈ ఆర్టికల్‌లో ఇచ్చినది సాధారణ సమాచారం. ఇది అందరికీ ఒకే రకంగా వర్తించకపోవచ్చు. వ్యక్తుల ఆరోగ్యాన్ని బట్టీ ఫలితాలు ఉంటాయి. దీన్ని లెక్కలోకి తీసుకునే ముందు.. సంబంధిత నిపుణుల సలహాలు తీసుకోండి.

## ఆపస్ కాలమానినిల ఆవిష్కరణ



కడప ఎడ్యుకేషన్, జనవరి 1, ప్రభాతవార్త

ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) 2024వ సంవత్సరం దైనందిన మరియు కాలమానినిలను కడప జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి, ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, ఆపస్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైనందినలోని జీవోలు ఉపాధ్యాయ వర్గానికి చాలా ఉపయోగకరంగా ఉన్నాయని, క్యాలెండరు, దేశభక్తి ప్రబోధాత్మికంగా, జాతతీయ భావాలను పెంపొందించే విధంగా ఉందని వారు ప్రశంసించారు. రాబోయే మార్చిలో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని దేశవ్యాప్తంగా మళ్లీ కోవిడ్ వైరస్ వ్యాప్తి చెందుతూ ఉండడం వలన విద్యార్థులను అప్రమత్తం చేయాలని వారు కోరారు. అనంతరం ఆపస్ జిల్లా అధ్యక్షులు సెట్టం చెన్నయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర సహాధ్యక్షులు రామమోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు సుదాకర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు చంద్రమోహన్, మీడియా ఇన్‌ఛార్జి బాలకృష్ణుడు, రెడ్డయ్య, హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

## కలిసికట్టుగా దైవభక్తితో సాగిపోదాం



కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త

48వ డివిజన్ కృపా కాలనీలో న్యూనేటీవ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డు ఛైర్మన్ గంగాదేవి, స్థానిక నాయకులు క్రిష్ణ స్వామి, ఖాజా హుసేన్ హాజరై ప్రసంగిస్తూ పాస్టర్ సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ యువతీ, యువకులు మాదక ద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో విమల, రవితేజ, కోకారి, అశోక్, వెంకటేష్, శాంతి రాజు, రాముడు, శివమ్మ, రోజా, నందిని, భాగ్యమ్మ, మాధేవి, జాన్, నరసయ్య, అంజలి, పట్టణ నలుమూలల నుంచి కృపా కాలనీ చర్చికి చేరుకొని న్యూ ఇయర్ ప్రార్థనలు చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన మైనార్టీ జేఏసీ అధ్యక్షుడు హనీఫ్



కలికిరి, జనవరి 1, ప్రభాతవార్త:

రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని సోమవారం చదుంలో కలికిరి మండలం మైనార్టీ జేఏసీ అధ్యక్షుడు వైఎస్సీపీ నాయకుడు హనీఫ్, ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మైనార్టీ నాయకుడు హనీఫ్‌ను అభినందించారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ యువకులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్



కలికిరి, జనవరి 1, ప్రభాతవార్త:

మండలంలోని నగిరిపల్లిలో పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని ఆయన తనయుడు నల్లారి అమర్‌నాథ్‌రెడ్డిని సోమవారం నూతన సంవత్సరం కావడంతో మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ అంబిటి రెడ్డిరామ్ తమ గ్రామస్థులతో అధిక సంఖ్యలో నగిరిపల్లికి చేరుకొని కిశోర్‌కుమార్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి, మర్రికుంటపల్లె పంచాయతీ ప్రజలను, కార్యకర్తలను, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఎం.ఆనంద్‌రెడ్డి, సి.గంగాధర్, వాసనూరి చిన్నరెడ్డయ్య, మర్రికుంటపల్లె టీడీపీ అధ్యక్షుడు వెంకటపతి, టీడీపీ యువ నాయకులు సుధాకర్, వెంకటరమణ, సురేష్, గణేష్, కిరణ్‌కుమార్, గంగాధర్, గురు ప్రసాద్, ఉదయ్‌కుమార్, నాగభూషణం, వెంకటరమణ, పంచాయతీ వార్డు మెంబర్ శంకరయ్య, సీనియర్ నాయకులు నరసింహులు, ఓబయ్య, వెంకట రమణ, ఎల్లయ్య, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## 181 పింఛన్లు మంజూరు

దువ్వూరు, జనవరి 1, ప్రభాతవార్త:

15 గ్రామ సచివాలయాల్లో నూతనంగా 181 పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. వీటిలో వృద్ధులకు 70, వితంతువులకు 54, వికలాంగులకు 57 మంజూరైనట్లు పేర్కొన్నారు. అలాగే మండలం మొత్తంపైన 7433 మందికి వివిధ రకాల పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. అందులో 4187 వృద్ధులకు, 1893 మంది వితంతువులకు, 926 మంది వికలాంగులకు, 71 మందికి చర్మకార్మికులకు, 54 ఒంటరి మహిళలకు, చేనేతలకు 40, వివిధ వ్యాధిగ్రస్థులకు 63 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మంగళవారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చింతకుంట, బుక్కాయపల్లె గ్రామాల్లో నూతన పింఛన్లు అందజేస్తారన్నారు. అనంతరం మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలవుతుందన్నారు.

## క్రైస్తవులకు బహుమతులు అందజేత



ముద్దనూరు, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల సంధర్భంగా భారతీయ జనతాపార్టీ మండల నాయకులు కటిక రెడ్డి మధుసూధన్ రెడ్డి, కుమారుడు గుణవంతు రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాడు పట్టణంలోని క్రైస్తవులకు హరిజనులకు బహుమతులు పంపిణి చేశారు. ప్రతి వ్యక్తి మానవతా దృక్పధంతో పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలను ఆదుకోవాలని కోరారు. గత సంవత్సరం వ్యక్తి సేవలను గుర్తించి తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్స్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ అవార్డు ఎంపిక చేశారన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేయాలని, ఇలాంటి పురస్కారాలు మరెన్నో వారి చెంతకు చేరాలని కోరారు.

## ఆపస్ కాలమానిని ఆవిష్కరణ



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త

స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో సోమవారం ఆపస్ కాలమానిని, గోడ కేలండర్‌ను ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించ వలసిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, మెరుగైన పీఆర్సీని ప్రకటించాలి. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఆపస్ జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహణరెడ్డి, వెంకట్రామి రెడ్డి, సీపీఎస్ నాయకులు జనార్ధన్, ఖాదర్‌బాష, ఎస్ఎల్‌టిపి నాయకులు సాయికుమార్, భోగా గంధాధర్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో సూర్యప్రతాప్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 1, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గ యువనేత, సేవా తత్పరుడు భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి తన అభిమానుల మధ్య సోమవారం తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డిపై ఉన్న తమ అభిమానాన్ని చాటు తూ నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరం భూమి రెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి జీవితంలో వెలుగులు నింపాలని ఆయన ప్రజా సేవ చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో భూమిరెడ్డి సూర్య సైన్యం పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్లేట్ల పంపిణి



ప్రొద్దుటూరు, జనవరి 1, ప్రభాతవార్త

2024 నూతన సంవత్సరం సంధర్భంగా దుస్తుమియా అండ్ సన్స్ ఫ్రూట్స్ మర్చంట్ అధినేత ఖాదర్ వలీ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు ప్లేట్లు పంపిణి చేశారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం దివ్యాంగులకు ప్లేట్లను పంపిణి చేశారు. కార్యక్రమంలో షఫీవుల్లా, మౌలా రబ్బాని, నూర్, అరాఫత్, అంజుమ్ తైబా, చలపతి, అఫ్జల్, ఇబ్రహీం, ఉమర్, నాగరాజు పాల్గొన్నారు.

## ఆర్‌సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త



తరతరాలుగా రాయలసీమలో కరవులు, కాటకాలతో పాలకుల అధికార దాహం వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వైఫల్యాల పట్ల ఉపాధి కరువై వలసలతో, ఆత్మహత్యలతో, ఎడారిని తలపించేలా మారిందని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. 2024 నూతన సంవత్సరం సందర్భంగా తన కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లింగమూర్తి, నగర కార్యదర్శి మగ్బుల్ బాషా, కార్యదర్శి వర్గ సభ్యులు, ప్రసాద్, తస్లీం, లక్ష్మీదేవి, రమేష్, రవి, విజయ్, ఖాసీం కరీమూన్, చాన్‌బేగం, నాయుడు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలకు విశేష స్పందన



కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త

రానున్న సంక్రాంతి పర్వదినం సందర్భంగా అంతరించిపోతున్న గ్రామీణ క్రీడలకు పూర్వ వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో రెడ్డి సేవా సమితి(కడప) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శివశివాని హైస్కూల్లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలలో పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో ప్రథమ విజేతగా సుభాషిణి, ఉమామహేశ్వరి నిలిచారు. కార్యక్రమంలో సమితి నాయకులు చంద్రఓబుల్‌రెడ్డి, లెక్కల కొండారెడ్డి పాల్గొన్నారు.

## 2024కు ఆత్మీయ వందనం తెలుపుతూ సంబరాలు



ప్రొద్దుటూరు, జనవరి 1, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజికవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఊరువాడ పట్టణ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆనంద ఉత్సవాలతో తారతమ్యం లేకుండా అందరు ఆటపాటలతో ఊరంతా ఆప్యాయంగా పండుగ చేసుకోవడం జరిగింది, గ్రామీణ, పట్టణ ప్రజలంతా నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు. ప్రజలు 2023 చివరిరోజున డిసెంబర్ 31సంధర్భంగా 2024కు ఆత్మీయ వందనం తెలపుతూ యువతతో పాటు పలు వర్గాలకు చెందిన వ్యక్తులు విందు వినోదాలతో వేడుకలు నిర్వహించు కున్నారు. విధ్యార్థులు మొదలుకొని ఎమ్మెల్యే వరకు కేక్‌లు కట్ చేసి పంచుకున్నారు.ఆదివారం అర్థరాత్రి 12గంటలు దాటగానే సోమవారం 2024 నూతన సంవత్సరా నికి స్వాగతం పలుకుతూ టపాసుల మోతలతో పలు గ్రామాలతో పాటు పట్టణమంతా సందడి నెలకొంది. కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాం క్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేరింతలు కొట్టారు. సోమవారం మహిళలు ఉత్సాహంగా తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. ఈ సంధర్భంగా పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో అన్ని శుభాలు కలగాలని ఆకాంక్షిం చారు. మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజుల రెడ్డి, మల్లెల లింగారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సురేష్‌నాయుడు, ముక్తియార్, ప్రొద్దుటూరు నియోజిక వర్గ బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసుల నివాసాలకు చేరుకున్న నియోజికవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి రాజకీయ నాయ కుల నివాసాలు అభిమానులతో కిక్కిరిసిపోయాయి.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త



2024వ సంవత్సర ఉత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ ప్రముఖులు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, డీఎస్పీ షరీఫ్, ఆర్డీవో కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, పలువురు సీఐలను కలిసి వారిని సన్మానించి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు నూతన పింఛన్లు పంపిణీ

రామాపురం, జనవరి 1, ప్రభాతవార్త

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జనవరి 2వ తేదీన మంగళవారం ఉదయం 9 గంటలకు కొత్తగా మంజూరైన పింఛన్లు జారీ చేయడం జరుగుతుం దని ఎంపీడీవో హైదర్ వల్లీ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అన్ని గ్రామాల సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు హాజరు కావాలని ఆయన కోరారు.

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**- జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి**

కడప వైద్యవిభాగం, జనవరి 1, ప్రభాతవార్త



బీసీలకు న్యాయం జరగాలంటే చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి అన్నారు. సోమవారం నగరంలోని పాత రిమ్స్‌లో ఉన్న బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు డిప్యూటీ సీఎం అంజాద్ బాషాను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లింగ మూర్తి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించాలని లింగమూర్తి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, ప్రధాన కార్యదర్శి త్రివిక్రం, యువ నాయకులు సీఆర్ఐ సునీల్, పస్తం అంజి, సీనియర్ నాయకులు ఖాదర్ బాషా, మునిరత్నం గౌడ్, కల్యా సుధాకర్, శ్రీనివాసులు, నారాయణ, చేలో రవి, ఓబులేసు, బాబయ్య, సింహం నంద్యాల సుబ్బ రాయుడు, మహిళలు నారాయణమ్మ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త

నూతన పరిష్కరించుకొని సోమవారం లక్కిరెడ్డిపల్లెలోని ఆలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. సందర్భంగా సర్వాంగ దేవి రామలింగేశ్వర స్వామి ఆలయ గంగమ్మ జాతరలోని అమ్మవారి ఆలయం, శ్రీలక్ష్మీ, వెంకటేశ్వర ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

## శ్రీనాధరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఎంయూ ఉద్యోగులు



పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త

స్థానిక నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ పీలేరు డిపో గౌరవాధ్యక్షులు జీవి.శ్రీనాథరెడ్డి, ఎస్టీవోలను కలిసి సోమవారం శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువతో సన్మానించారు.. అనంతరం డిపోలో ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలిపి గిఫ్టులు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమానికి అన్నమయ్య జిల్లా కార్యదర్శి పీఎస్ఎం రాజు, జిల్లా కమిటీ నాయకులు ఎమ్‌హెచ్ నాయుడు, కేవిఎస్ సుబ్రమణ్యం, డిపో అద్యక్షులు జీఎస్ రామయ్య, బీఆర్‌బీ నాయక్, పీవి. నాయుడు, నాగరాజ, శేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దువ్వూరు, జనవరి 1, ప్రభాతవార్త

మండల పరిధిలోని దువ్వూరు - ప్రొద్దుటూరు రహదారిలో డిసెంబరు 22వ తేదీన ఆళ్లగడ్డకు పోవు ఓబులేసు (51) గాయపడ్డాడు. అతను చికిత్స పొందుతూ సోమవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ప్రొద్దుటూరులోని దస్తగిరిపేటకు చెందిన ఓబులేసు 22న మోటారు సైకిల్‌పై వెళ్తూ దువ్వూరు సమీపంలో అదుపు తప్పి పడిపోయాడు. చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొంది అక్కడి నుంచి కర్నూలుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కర్నూలు ఆసుపత్రి వారు దువ్వూరు పోలీసులకు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వైకాపా మండల ఉపాధ్యక్షుడిగా మహేష్‌రెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 1, ప్రభాతవార్త



తంబళ్లపల్లె మండల వైకాపా మండల ఉపాధ్యక్షుడిగా గంగిరెడ్డి పంచాయతీ మాజీ సర్పంచ్ మనోహర్‌రెడ్డి కుమారుడు మహేష్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన మండల స్థాయిలో వైకాపా అభివృద్ధితో పాటు ప్రజలకు ప్రభుత్వ పథకాల అవగాహన, సచివాలయ కన్వీనరుగా అహర్నిశలు ఆయన చేసిన సేవలకు మండల ఉపాధ్యక్షుడు తనకు వైకాపా మండల ఉపాధ్యక్షుడిగా బాధ్యత గల పదవి అప్పజెప్పిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా ఆయన చారిత్రాత్మక అభివృద్ధి చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని రాబోయే ఎన్నికల్లో సైతం ఆయన ఘన విజయానికి తన వంతు కర్తవ్యంగా నిరంతర కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన ఎంపికపై వైకాపా మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వాటర్‌షెడ్ ఛైర్మన్లు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## మల్లయ్యకొండ వేలాది మంది భక్తులతో కిటకిట..

తంబళ్లపల్లె, జనవరి 1, ప్రభాతవార్త



తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండ సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ఎన్నడూ లేని విధంగా వేలాది మంది భక్తులతో కిటకిటలాడింది. ఉదయం 5 గంటల నుంచే భక్తుల రాకతో మల్లయ్యకొండ ఛైర్మన్ కేఆర్ మల్ రెడ్డి, ఈవో రమణ వారి సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చేశారు. భక్తులు వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మదనపల్లి డిపో మేనేజర్ వెంకట రమణారడ్డి భక్తుల సౌకర్యార్థం కొండపైకి అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేశారు. తంబళ్లపల్లె సాయిబాబా ఆలయాలు, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో భక్తులతో కళకళలాడాయి.

## తంబళ్లపల్లె సీహెచ్‌సీ డాక్టర్‌గా నరసింహరాజు

తంబళ్లపల్లె, జనవరి 1, ప్రభాతవార్త



తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రానికి మరో అదనపు డాక్టర్ సమర సింహరాజు బాధ్యతలు చేపట్టారు. ఆయన రాయచోటి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటికే 6 మంది డాక్టర్లు ఉండగా సమరసింహరాజు చేరికతో మొత్తం 7 మంది డాక్టర్లు రావడంతో సమస్య తీరినట్లు మెడికల్ ఆఫీసర్ డా.వెంకటరామయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. తంబళ్ల పల్లె ప్రభుత్వాసుపత్రికి ప్రతి రోజు సుమారు 300 ఓపీ రోగులతో పాటు అత్యవసర కేసులు కుని ఆపరేషన్ కేసులతో ఇబ్బంది పడే వారమని ఈ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చూపిన చొరవతో డాక్టర్ల సమస్యలతో పాటు సిబ్బంది సమస్య తీరిందని నూతన అదనపు భవనం పూర్తయితే మారుమూల గ్రామాల్లోని ప్రతి రోగికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు.

## ఎమ్మెల్యేకు మండల నాయకులు శుభాకాంక్షలు

రామసముద్రం, జనవరి 1 ప్రభాతవార్త :



మండలంలోని వైసిపి నాయకులు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు వెల్లువులా తెలిపారు. పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, స్వీటు పంచిపెట్టి శుభా కాంక్షలు తెలిపారు. మండల ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి, రామచంద్రారెడ్డి, కేవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, నందరెడ్డి, భాస్కర్‌గౌడు, సుబ్బారెడ్డి, రాధారెడ్డి, చంద్రా, రెడ్డివీర గౌడు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## నగిరిపల్లెలో నల్లారి అభిమానుల నూతన సందడి

పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజక వర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి స్వగ్రామం నగిరిపల్లెలో కొత్త సంవత్సరం సందర్భంగా తెదేపా శ్రేణులు నల్లారి అభిమానులు సందడి మొదలైంది. సోమ వారం నూతన సంవత్సరం సందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి తనయుడు అమర నాథరెడ్డి తెదేపా శ్రేణులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు, అభిమానులు అందుబాటులో ఉండడంతో గజపూలమాలలతో బుక్కేలతో శాలువలతో సత్కరించి నినాదాలు హోరెత్తించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాలతో పాటు నియోజ క వర్గంలోని పలు మండలాల నుంచి భారీగా తరలివచ్చిన నేతలు, అభిమానులు తండ్రి తనయు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పీలేరు నియోజకవర్గంలో కిశోర్‌కుమార్‌రెడ్డిని గెలి పించి కానుకగా ఇస్తామని ప్రజా సంక్షేమంతో పాటు అభివద్ధి పథకంలో కొత్త ప్రభుత్వం కొనసాగాలని కోరారు. కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవ త్సరం సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని, నల్లారి కుటుం బంపై మీరు చూపించే అభిమానం వెల కట్టలేనివని కొనియాడారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త



నూతన సంవత్సరాది పురస్కరించి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు స్థానిక దేవాలయా లలో ప్రత్యేకంగా అలంకరించిన దేవతామూర్తులను నూతన సంవత్సరం రోజున అధిక సంఖ్యలో భక్తులు దేవుని దర్శించుకున్నారు. ఆలయాల వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు వేకువ జామునుంచే పూజలు జరిపారు. సోమవారం కావడంతో శివాలయాలలో అదిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు అర్చనలు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. పీలేరు పట్టణంలోని కడప మార్గంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, కోటపల్లెలో వెలసిన శ్రీపద్మావతి ఆండాళ్ సమేత వెంకటేశ్వర స్వామి, సాయిబాబా ఆలయం, శివాలయం, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, వినా యక స్వామి, శ్రీచెన్నకేశవ స్వామి ఆలయాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షులు తెలుపుతున్న సర్పంచి

పీలేరు, జనవరి 01 ప్రభాతవార్త



2024 నూతన సంవత్సరం సందర్భంగా పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథ రెడ్డిని, వైసీపీ యువ నాయకులు జీ.వి.రాకేష్ రెడ్డిని సోమవారం తమ స్వగహం కోటపల్లెలో సర్పంచి జీనత్ షఫీ, కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచితో పాటు ప్యారూఖాన్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నల్లారి ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కలికిరి, జనవరి 1, ప్రభాతవార్త:**

మండలంలోని నగిరిపల్లిలో పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి స్వగృహంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్ కుమార్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పీలేరు నియోజకవర్గం నుంచే కాకుండా పుంగనూరు నియోజకవర్గం, అన్నమయ్య జిల్లా నుంచి అధిక సంఖ్యలో తెదేపా శ్రేణులు నగరపల్లికి చేరుకొని కిశోర్‌కుమార్‌రెడ్డికి ఆయన తనయుడు నల్లారి అమర్‌నాథ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కేవీపల్లి మండలం జిల్లెల్ల మంద కురవపల్లెకు చెందిన కామిని రెడ్డిశేఖర్ నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి వీరాభిమాని. గత 12 సంవత్సరాలుగా ఏటా భారీ కేక్‌ను నగిరిపల్లికి తెచ్చి కిశోర్‌కుమార్‌రెడ్డి, ఆయన తనయుడు అమర్‌నాథ్‌రెడ్డితో కేక్ కట్ చేయించడం ఆయన వీరాభిమానానికి నిదర్శనం. సోమవారం మరోసారి 150 కేజీల భారీ కేక్ తిరుపతి నుంచి తన సొంత ఖర్చులతో నగిరిపల్లెకు తెచ్చి ఆ కేక్‌ను వారితో కట్ చేయించారు. అదే విధంగా తెదేపా నాయకులు భారీ కేక్‌లు తెచ్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి నాయకులు, కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం తెదేపాకు పూర్వ వైభవం రానుందని రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, రాజంపేట పార్లమెంటు టీడీపీ కురభసంఘం అధ్యక్షులు బి.జనార్ధన్‌గౌడ్, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, తెదేపా సీనియర్ నాయకులు వాటర్‌షెడ్ రవి, ఎం.ఆనంద్‌రెడ్డి, కె.సహదేవరెడ్డి, కొట్టాల చల్లయ్య, వాసనూరి చిన్నరెడ్డయ్య, పీలేరు నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.అగస్తీశ్వర్, కేవీపల్లి మండలం టీడీపీ మహిళా నాయకురాలు గీతమ్మ, కలికిరి మండలం టీడీపీ మహిళా నాయకురాలు రోజా, మైనార్టీ నాయకులు ముస్వర్ అలీ, నాయకులు సుధాకర్‌రెడ్డి, కంభం వెంకట రమణారెడ్డి, రాజంపేట పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మోహన్, కలికిరి పంచాయతీ టీడీపీ నాయకులు రాజేష్, మర్రికుంటపల్లె పంచాయతీ టీడీపీ అధ్యక్షులు వెంకటపతి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ఆనందం వెల్లివిరియాలి



కేక్ కట్ చేస్తున్న కళాశాల కరెస్పాండెంట్, కోశాధికారి కందుల రాజేశ్వరమ్మ గారు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని)

**కడప జనవరి 1, ప్రభాతవార్త**

గత సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ సుఖ సంతషాలతో నూతన సంవత్సరం వెల్లి వెరియాలి అని కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) తెలిపారు. ఈ సందర్భంగా కలశాల కే ఎస్ ఎన్ ఆర్ ఘాట్‌లో కళాశాల కల్చరల్ విభాగం వారు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుక కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న శుభ తరుణంలో కొత్త ఆశలు, ఆశయాలలకు ఊపిరి పోయాలని, నూతన ఆవిష్కరణలు, శాస్త్ర సాంకేతికరంగాల్లో, పరిశోధనల వైపు గొప్ప ప్లాట్ ఫార్మ్ ఏర్పాటు చేసుకొని పురోగతిని సాధించాలని హితవు పలుకుతూ, కళాశాల అభ్యున్నతికి కృషి చేయాలని పేర్కొంటూ విద్యార్థులకూ, సిబ్బందికి నూతన సంవత్సర శభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, కోశాదికారి కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ ఎస్ ఎస్ మూర్తి, కే ఎల్ ఏం మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఏం.వి.రత్నమ్మ కే ఎస్ ఆర్ ఏం కళాశాల మేనేజ్మెంట్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ మోహన్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్ వివిధ విభాగాధిపతులు, డీన్లు, కార్య క్రమ సమన్వయ కర్త డాక్టర్ బి.వీర శంకర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు




**చిన్నమండెం, జనవరి 1(ప్రభాతవార్త):**

మండలంలో 2024 నూతన సంవత్సర వేడుకలు సోమవారం జనవరి 1వ తేదీ మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు రాత్రి 12 గంటలకే కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేరింతలు కొట్టారు. ప్రతి ఒక్కరూ వివిధ ప్రాంతాల్లో ఉన్న బంధుమిత్రులకు సెల్ ద్వారా విష్ యూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని దేవగుడిపల్లె లక్ష్మీ నరసింహస్వామి, ఆంజనేయస్వామి, మల్లూరు శివాలయం దేవాలయాలకు జనాలు పోటెత్తారు. అక్కడ ఏడాదంతా సకల సంతోషాలు ప్రసాదించమని మొక్కుకున్నారు. నాయకులకు, అధికారులకు పూల మాలలు వేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఫోటోలు దిగారు.

## కొత్తపేటలో భారత్ సంకల్పయాత్ర



**పుల్లంపేట, జనవరి 1 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలం కొత్తపేట గ్రామ పంచాయతిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతి సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని ఇఒపి ఆర్‌డి ప్రకాశం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పలు పథకాల గురించి సవివరంగా వివరిస్తూ పథ కాల గురించి తెలియజెప్పారు.ఎంపిడిఒ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడికి సంబంధించిన బాలామృతం తదితర వాటిని పిల్లల తల్లులకు పంపిణీ చేయడం జరిగింది. మండలస్థాయి అధికారులు, వికసిత్ భారత్ కన్వీనర్, ఎంపిటిసి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఊరు శుభ్రత ఆరోగ్యానికి భద్రత

### హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య

**పీలేరు, జనవరి 01ప్రభాతవార్త**



పారిశుద్ధ్యం పాటిస్తే పల్లె ప్రజలు ఆరోగ్యంగా ఉండవచ్చు నని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య తెలిపారు. సోమవారం తలపుల పీహెచ్‌సీ పరిధిలోని మేళ్లచెరువు పంచాయతీ మిథులానగరం గ్రామంలో డాక్టర్ రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు వైద్యశిబిరం నిర్వహించి 9 మందికి మలేరియా రాపిడ్ టెస్టులు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. నీటిని మరగబెట్టి చల్లార్చి తాగాలని చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని, ఈగలు వాలిన ఆహార పదార్థాలు భుజించరాదని, చెత్తాచెదారం పెంట కుప్పలను గ్రామ చివర్లో దూరంగా వేయా లని వ్యక్తి గత పరిశుభ్రత జాగ్రత్తలు పాటించినచో జ్వరం, పచ్చకామెర్లు, టైఫాయిడ్, మలేరియా, కడుపు నొప్పి లాంటి అంటువ్యాధులు రావని గ్రామ ప్రజలకు కొండయ్య సూచించారు. ఈకార్యక్రమంలో సీహెచ్ఓ కుముద, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పలువురు ఆర్యవైశ్య ప్రముఖులకు సన్మానం



**బద్వేలు రూరల్, జనవరి 01 ప్రభాతవార్త :**

నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆదివారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, సత్యా టౌన్‌షిప్ సముద్రాల సుబ్బారావు, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కనమర్లపూటి ప్రసాద్, యోగివేమన యూనివర్సిటి కౌన్సిల్ మెంబర్ కొండపల్లి సుబ్బారావు అలాగే శ్రీ సత్యనారాయణ ఐరన్ అండ్ హార్డ్ వేర్ షాపు యజమాని దరిశి సుబ్రమణ్యంతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులను పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు, ఆర్యవైశ్య నాయకులు మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, హజరత్, బచ్చు సురేష్, కొలిశెట్టి నాగరాజ, జొన్నలగడ్డ శ్రీధర్, మునగా చలమయ్య, ఉరిమి శ్రీనివాసులు, భూపాలం నాగరాజారావు, దిండుకుర్తి సుబ్బరాయుడు, మాలేపాటి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఆర్య వైశ్య నాయకులు పలువురు నాయకులను శాలువా, పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర ఖుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాలేపాటి సునీల్‌కుమార్, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులను , నాయకులను మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మంగారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**బ్రహ్మంగారిమఠం, జనవరి 01 ప్రభాతవార్త :**



జగద్గురువు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఆయన సతీమణి మనుమరాలుతో పాటు ఎంపీపీ వీరనారాయణరెడ్డికి ఆలయ మర్యాదలతో మేనేజర్ ఈశ్వరయ్యాచారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేకు పూర్వపు మఠాధిపతి కుమారులైన వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ స్వామి సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా కలగాలని ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆ వీర బ్రహ్మేంద్ర స్వామిని కోరు కుంటున్నానన్నారు. కార్యక్రమంలో పాలరామిరెడ్డి, రజక సంఘం అధ్యక్షులు గురు మూర్తి, యల్లటూరు శివారెడ్డి, శీలం లక్ష్మినరసయ్య గౌడ్, జిల్లా యూత్ కార్యవర్గ కమిటి సభ్యులు ఆవుల దస్తగిరి, చెప ్పలి ఈశ్వర్‌రెడ్డి, భూమిరెడ్డి క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

## పాత విగ్రహాలు పగల గొట్టడం మళ్లీ కట్టడం అభివృద్ధా?

### మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి



**పులివెందుల, జనవరి 1, ప్రభాతవార్త**

సర్పంచి నుండి ఎమ్మెల్యే, ఎంపీ పదవులు, 1978 నుండి గెలిచింది వైఎస్ కుటుంబీకులే అయితే అభివృద్ధి చేయాల్సింది ఎవరు అని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవులన్నీ వైఎస్ కుటుంబీకులు దక్కించుకుని అభివృద్ధి చేయడానికి మమ్మల్ని బాధ్యులుగా చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామని, చెబుతున్నారని, కానీ వాస్తవానికి వారు చేసింది పాత విగ్రహాలు, పాతకూడళ్లను పగలగొట్టడం, మళ్లీ కట్టడమే వారు చేసిన అభివృద్ధా అని ప్రశ్నించారు. గాంధీ సర్కిల్, ఇదివరకు ఉన్న ఆర్టీసీ బస్టాండు కూడలి, రింగ్‌రోడ్డు చుట్టూ ఉన్న కూడళ్లను పగలగొట్టి మరలా కట్టడం మీరు చేసిన అభివృద్ధా అన్నారు. నాణ్యతలేని పనులు చేసి కోట్ల రూపాయల నిధులను వృధా చేశారని అన్నారు. చిన్నపాటి వర్షం కురిసినా నూతనంగా నిర్మించిన బస్టాండులో బకెట్లతో నీళ్లు పట్టుకుంటున్నారని, ఇందుకు కారణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో ప్రారంభించాలని అన్న తొందరలో ఒకరోజు ప్లాస్టింగ్, ఒకరోజు పెయింట్ వేయడం వల్ల నాణ్యతలోపించడమే అన్నారు. వేల కోట్లను రైతాంగ సంక్షేమం కోసమో లేక ఉద్యోగ కల్పనకు ఉపయోగించి ఉంటే లాభం జరిగేదన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి రాణితోపు వద్ద బోటింగ్ ఏర్పాటు కోసం యర్రబల్లె చెరువు నుండి నీళ్లు వచ్చేలాగా పనులు చేశారని, కానీ రైతుల సంక్షేమం కోసం మొన్న ముఖ్యమంత్రి వచ్చిన సమయంలో రైతు నాయకుడు బలరామిరెడ్డి యర్రబల్లె చెరువుకు నీరు వచ్చేలా చేయించాలని, అప్పుడే రైతాంగానికి మంచి జరుగుతుందన్నారు. అలా చేస్తే మళ్లీ బోటింగ్ ప్రాంతానికి పూడిక చేరుతుందని, దీంతో కోట్ల రూపాయలు వృథా అవుతాయన్నారు. సిరిబండి రస్తా గురించి రాజకీయ నాయకులు, హిందూ ఐక్యవేదికలు ఎన్నిసార్లు చెప్పినా వినకుండా పాతమార్కెట్‌లో నిర్మాణాలు చేపట్టారని, ప్రస్తుతము వాటిని పగలగొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత ప్రజాధనం వృధా అవడానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. 2019 నుండి 2024 వరకు తెదేపా హయాంలోనే కృష్ణాజలాలను తెప్పించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. పులివెందుల నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పులివెందులలో నిధులు వృధా చేస్తున్నారన్న విషయం ప్రతి ఒక్కరికీ అర్థమైందన్నారు. కొంతమంది వారికి ఇచ్చిన పదవులను న్యాయం చేయలేక ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక్కడ నిధులు వెచ్చిస్తోంది అభివృద్ధి కోసమా లేక కాంట్రాక్టర్ల కోసమా అన్న విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తెదేపా కన్వీనర్లు శివమోహన్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, బాలస్వామిరెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఏడాదిలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



**రాయచోటి,జనవరి01,ప్రభాత వార్త :**

నూతన ఏడాదిలో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు పాడి పంటలతో వెల్లివిరియాలని రాయ చోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి అన్నారు. రమేష్ కుమార్ రెడ్డి స్వగృహం లక్కిరెడ్డిపల్లె నందు గాలివీడు రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల కార్యకర్తలు ప్రజలు అభిమానులు, ఉదయం 6గంటల నుండి భారీగా తరలి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అభిమానులు రమేష్ కుమార్ రెడ్డి చేత కేక్ కట్ చేయించారు. అక్కడి నుండి రాయచోటి పట్టణం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10గంటలకు రమేష్‌కుమార్‌రెడ్డి హజరయ్యారు. రాయ చోటిలోని ఆయన నివాసం వద్ద అప్పటికే చిన్నమండెం, సంబేపల్లె, రాయచోటి, గాలివీడు, మండలాలలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుని ఆయనకు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రజల జీవితాల్లో సుఖ సంతో షంతో పాటు పాడి పంటలతో వెల్లివిరియా లని గత ఏడాది తీపి చేదు సంఘ టనలను జ్ఞాపకాలుగా పెట్టుకొని కొత్త ఆశలతో నూతన ఏడాదిలో నియోజకవర్గం ప్రజలు ఉద్యోగులు వ్యాపారులు రైతులు అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరించారు.

## ఆధునికమైన బయోనిక్ ఆమ్స్ (కృత్రిమ చేతులు)ను అందజేసిన కలెక్టర్



**రాయచోటి,జనవరి01,ప్రభాత వార్త :**

జిల్లాలోని టి సుండుపల్లె మండలం జికె రాచపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సులేమాన్ అను అబ్బాయికి 2022 మే నెలలో అనుకోకుండా విద్యుత్ ఘాతానికి గురికావడం వలన రెండు చేతులు పూర్తిగా కాలిపోయాయి. ఈ సంఘటనతో సులేమాన్ మరియు అతని తల్లిదండ్రులు పూర్తిగా కుంగిపోయి భవిష్యత్ అంధకారం అవుతుందని దిగులు పడ్డారు. ఈ క్రమంలో 2023 ఆగస్టు మాసంలో రాయచోటి కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమములో సులేమాన్ మరియు అతని తల్లి జిల్లా కలెక్టర్ కు వినతి ఇవ్వడం జరిగింది. విద్యార్థి సులేమాన్ పరిస్థితి చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వం ద్వారా అతనిని ఆదుకోవడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖను ఆదేశించారు. కలెక్టర్ స్వయంగా సదరు అర్జీని పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ మేరకు 2023 సెప్టెంబర్ 11న రూ.65 వేలు విలువ చేసే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తో పని చేసే స్మార్ట్ పోన్‌ను సులేమాన్ కు అందజేయడం జరిగింది. అదే రోజు విద్యార్థికి దైనందిన జీవితం లో సహాయపడే ఆధునికమైన బయోనిక్ ఆమ్స్‌ను త్వరితగతిన ఇప్పించవలసినదిగా జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీని ఆదేశిస్తూ అందుకు కావాలసిన నిధులను రూ2.50లక్షలను మంజూరు చేయడం కూడా జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి కుడి, ఎడమ చేతులకు జర్మనీ నుండి త్వరతగతిన రోబోటిక్ ఆర్మ్ తెప్పించారు. వీటిని సోమవారం రాయచోటి కలక్టరేట్‌లోని తన చాంబర్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థి సులేమాన్ కు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా నోట్ బుక్‌లో హ్యాపీ న్యూ ఇయర్ సార్ అని విద్యార్థి సులేమాన్ రాసి కలెక్టర్ కు తన కృతజ్ఞతలు తెలియపరిచారు. ఆధునికి కృత్రిమ చేతులు అమర్చిన ఫలితంగా ప్రస్తుతం సులేమాన్‌కు తినడం, రాయడం, వంటి దైనందిన కార్యక్రమాలు సొంతంగా చేసుకునే సదుపాయం ఏర్పడింది. ఎంతో ఆత్మ విశ్వాసంతో జీవితంలో ముందడుగు వేయడానికి సిద్ధపడ్డాడు. కలెక్టర్ చూపిన చొరవ, ఔదార్యానికి బాలుని తల్లిదండ్రులు కలెక్టర్ మేలును జీవితంలో మరువలేమని,ఎప్పటికీ రుణపడి ఉంటామని కన్నీటితో తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. కృత్రిమ చేతులతో బాగా రాయడం అలవాటు చేసుకోవాలని బాగా చదువుకొని జీవితంలో అభివృద్ధిలోకి రావాలని జాయింట్ కలెక్టర్ విద్యార్థి సులేమాన్ ను బుజం తట్టి ప్రోత్సహించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## పుట్టాని కలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిద్దారం...



**ఖాజీపేట జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సారాన్ని పురస్కరించుకుని తెదేపా మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్‌ని మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక మైనారిటీ సెల్ కార్యదర్శి సిద్దారం ఖదిరుల్లా కలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ ని సిద్దారం ఖదిరులల్లా ఆయన వర్గీయులు గజమాలతో సత్కరించారు.రానున్న నూతన సంవత్సరంలో పుట్టాను అత్యంత భారీ మెజారిటీతో మైదుకూరు ఎమ్మెల్యేగా గెలిపొందేందుకు కృషి చేస్తామని. పుట్టా విజయాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.పుట్టాను కలి సి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అబ్దుల్, జాఫర్,గౌస్ లాజం ,కె.కె. బ్రదర్స్ ,హర్షద్ ఉన్నారు.



ఎపిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్ములదిన్నె సుధాకర్‌మాదిగను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

- ప్రభాతవార్త ప్రొద్దుటూరు

## 2024లో తెలుగుదేశం విజయం ఖాయం

### అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు



**రాజంపేట అర్బన్, జనవరి 1 ప్రభాతవార్త**

ఈ యేడాదిలో జరిగే ఎన్నికల్లో చంద్రబాబునాయకత్వంలో రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక రాజు విద్యాసంస్థల ఆవరణంలో నూతన సంవత్సర వేడుకల్లో జగన్‌మోహన్‌రాజు పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులుగా జగన్‌రాజుకు నియోజకవర్గం లోని అన్ని మండలాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీశ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు సైనికుల్లా పనిచేసి ఇప్పటి నుంచే ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే విజయం సాధించవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, పార్లమెంట్ నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్లు టి.సంజీవరావు, మనుబోలు వెంకటేశ్వర్లు, తెలుగుయువత నేత ఇడిమడకలకుమార్, తెలుగు మహిళ మాజీ జిల్లా అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, మాజీ మండల కమిటి అధ్యక్షులు బాసినేని వెంకటేశ్వర్లు, వీరబల్లె మండల కమిటి అధ్యక్షులు భానుగోపాల్‌రాజు, ఒంటిమిట్ట మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్యానాయుడు, నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు జగన్‌రాజు సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## పంతగానికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు



**చిట్వేలి, జనవరి 1 ప్రభాతవార్త**

ఆంగ్ల నూతన సంవత్సరం 2024 సందర్భంగా సోమవారం టిడిపి పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్‌ను నియోజక వర్గ, చిట్వేలి టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను తు.చ తప్పకుండా పాటిస్తూ వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను ఎండగడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కోసం పోరాడుతున్న ప్రజా మనిషి పంతగానికి అధిష్టానం రైల్వేకోడూరు టిక్కెట్ కేటాయిస్తే తప్పకుండా విజయం సాధిస్తారని, మేమంతా కష్టపడి పనిచేస్తామని ఈ సందర్భంగా మండల టిడిపి యువ నాయకులు కాకర్ల నాగార్జున సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, బిసి నాయకులు నంద్యాల ధనంజయ, యువ నాయకుడు బొక్కసం సునీల్, బాలు రెడ్డయ్య, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## నూతన ఏడాదిలో ప్రజలందరూ బాగుండాలి

### అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన ఏడాదిలో ప్రజలందరూ బాగుండాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు ఆకాంక్షించారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా రాయచోటి వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని కలిసి కేక్ కట్ చేసి స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డికి వారు నతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డితో పాటు స్థానికమండల స్థాయి అధికారులు ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లా సలహా మండల సభ్యులు రవిరాజు, మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, సుబ్బరాయుడు, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు వార్డు మెంబర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం వేడుకల్లో ఎంపీపీ




**వీరబల్లి,జనవరి01,ప్రభాత వార్త :**

నూతన సంవత్సర సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక జీవిఆర్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో మెలగాలన్నారు. అనంతరం ఎంపీపీ నివాసంలో జిల్లా బిసి సంఘం నాయకుడు ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డిని కలసి నూతన సంవత్సర సుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంమలో వైసిపి నాయకులు విష్ణు రెడ్డి, గుర్రప్పగారి పల్లె వైసిపి నాయకులు సుబ్బరామరాజు, ఒదివీడు ఎంపీటీసీ సుబ్బ రామరాజు, బాషావల్లి, బుజ్జి బాష, జగిలిబాబు, పెంచలయ్య, మట్లి సింగిల్ విండో అధ్యక్షుడు సాదు రామాంజులు రెడ్డి, డాక్టర్ రాంమ్మోహన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీశేఖర్ రెడ్డి, వార్డు మెంబర్ యల్.చంద్ర, జీవిఆర్ ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది జాఫర్ పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటిలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గిరీష పియస్‌ను కలసి నూతన సంవత్సర సుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌ను కలసి పుష్పగుచ్చం అందించారు. కార్యక్రమమంలో ఒదివీడు ఎంపీటీసీ సుబ్బరామ రాజు, బాషావల్లి, గుర్రప్పగారిపల్లె వైసిపి నాయకుడు సుబ్బరామరాజు, జగిలి బాబు, గుర్రప్పగారిపల్లె సుబ్బరామరాజు ఉన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిసత్ చైర్మెన్ ఆకేపాటి అమర్ నాథ రెడ్డిని వీరబల్లి మండల అధ్యక్షుడు గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీపీ మండల తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం సందర్భం గా రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డిని రాజంపేట లోని ఆయన కార్యాలయంలో వీరబల్లి మండల అధ్యక్షుడు గాలివీటి రాజేంద్ర నాథ రెడ్డి కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మండల తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమమంలో ఒదివీడు ఎంపీటీసీ సుబ్బరామరాజు, బాష వల్లి, గుర్రప్ప గారిపల్లె వైసిపి నాయకుడు సుబ్బరామరాజు, బాబు పాల్గొన్నారు.